

అమిగోస్‌లో... అధునాతన సౌకర్యాలు


అమిగోస్ అధినేత అనిత్‌రెడ్డి

తిరుపతి సిటీ: అమిగోస్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో తిరుపతిలోని కరకంబాడి రోడ్డు, తిమ్మినాయుడు పాళెం, కూరపాటి లేఅవుట్ సమీపంలో, అవిలాల గ్రామ సచివాలయం సమీపంలో అధునాతన సౌకర్యాలతో అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నట్లు సంస్థ అధినేత అనిత్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు, మూడు, నాలుగు బెడ్‌రూమ్ లగ్జరీ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, నగరంలో ఇంతవరకు ఇటువంటి అధునాతన సౌకర్యాలు ఎక్కడా లేవని తెలియజేశారు. అతితక్కువ ధరకు సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరుగుతోందన్నారు. స్విమ్మింగ్ పూల్, సీసీ కెమెరా, ప్లే గ్రౌండ్, జాగింగ్ పార్క్, ఇండోర్ గేమ్స్, మల్టీపర్పస్ పార్టీ హాల్ తదితర అధునాతన సౌకర్యాలతో నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. ఆసక్తిగల వారు ఇతర వివరాల కోసం 96032 22822, 96032 22722 నంబర్లలో సంప్రదించవచ్చని తెలియజేశారు.

బీటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ


బీటీఏ క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ బాబ్జీ

పాకాల: ఎమ్మార్సీ కార్యాలయంలో బీటీఏ (బహుజన టీచర్స్ అసోసియేషన్) క్యాలెండర్‌ని ఎంఈఓ బాబ్జీ, ఎంఈఓ-2 లింగయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ బీటీఏ ద్వారా అనేక ఉపాధ్యాయ సమస్యలపై నాయకులు పోరాటాలు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. బీటీఏ నాయకులు గుండ్లపల్లి ఆంజనేయులు, ఆదికేశవులు, జయపాల్, రామచంద్రయ్య, రాజేంద్రుడు, తులసీరామ్, కృష్ణమూర్తి, కె.జ్యోతి, పి.వెంకటయ్య, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలలో చిల్లీస్


చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజి

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ వారు గత 14 సంవత్సరాలుగా ప్రజలు మెచ్చే విధంగా నోరూరించే రుచులతో ఆకట్టుకుంటున్నారు. అధినేత అంజిని తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి ముందుగానే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరోనా విలయతాండవం చేస్తున్న రోజుల్లోనే చాలా మంది పేదవారికి ఉచితంగా ఆహారాన్ని అందించారు. పలు ప్రదేశాలలో చలివేంద్రాలు మూడు సంవత్సరాలుగా ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. పేదవారి జీవనోపాధికి తోపుడు బండ్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు వంటి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఎల్లప్పుడూ ప్రజల మన్ననలను పొందుతూనే ఉన్నారు.

కీర్తి న్యూరోలో అత్యవసర సేవలు


కీర్తి న్యూరో హాస్పిటల్ అధినేత డాక్టర్ ఏఎస్.కీర్తి

తిరుపతి కల్చరల్: కరకంబాడి రోడ్డులోని గెస్ట్‌లైన్ హోటల్ ఎదురుగానున్న కీర్తి న్యూరో హాస్పిటల్‌లో అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయి. న్యూరాలజీలో అనుభవజ్ఞులైన సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ఏఎస్ కీర్తి అన్ని రకాలైన మెదడు, నరాలు, వెన్నెముక, మూర్ఛ సంబంధిత వ్యాధులకు వైద్యం అందిస్తున్నారు. నాలుగు గంటల్లోపు పక్షవాతానికి అత్యవసర చికిత్స(థ్రాంబోలైసెస్) చేస్తున్నారు. 24/7 ఎమర్జెన్సీ వెంటిలేటర్స్ గల 10 పడకల ఐసీయూ, సిటీ స్కాన్, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ తదితర కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉన్నాయి. తమ వద్ద డాక్టర్ రాజశేఖర్ నాయుడు జనరల్ మెడిసిన్, డాక్టర్ శివకుమార్ జనరల్ సర్జరీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అన్ని రకాలైన మెడికల్ అండ్ సర్జికల్ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని హాస్పిటల్ అధినేత డాక్టర్ అంతటి సోమ కీర్తి తెలిపారు.

హోమ్ డెకార్స్‌లో ఆరోగ్యకరమైన లేటెక్స్ పరుపులు


హోమ్ డెకార్స్ షోరూం

తిరుపతి కల్చరల్: మన్నికైన, సౌకర్యవంతమైనదే కాక ఆరోగ్యానికి దోహదపడే వంద శాతం నేచురల్ అండ్ కూల్ ఆర్థోపెడిక్ లేటెక్స్ పరుపులు అందించడంలో హోమ్ డెకార్స్ ప్రత్యేకత అని అధినేత పి.కిషోర్‌కుమార్ తెలిపారు. 15 ఏళ్ల క్రితం హోమ్ డెకార్స్ ఏర్పాటుతో నాణ్యమైన, మన్నికైన ఆధునాతనమైన గృహ అలంకరణ సామగ్రి అందిస్తూ ప్రజలు ఆదరణ పొందుతున్నామన్నారు. సరికొత్తగా వెన్నునొప్పిని నియంత్రించే సరికొత్త లేటెక్స్ మ్యాట్రిస్ పరుపులను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇవి తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని స్మార్ట్ బజార్ ఎదురుగానున్న హోమ్ డెకార్స్‌లో అందుబాటులో ఉన్నాయి. లేటెక్స్ పరుపులు 30 శాతం తక్కువ ధరతో అందించడమేకాక ప్రతి పరుపు కొనుగోలుపై ఉచితంగా తలగడలు, బెడ్‌షీట్ ఫిట్టర్, వాటర్ ప్రొటెక్టర్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. లేటెక్స్ సింగిల్ కాట్ రూ.9 వేలు నుంచి లక్షల రూపాయల ధర వరకు అందుబాటులో లభిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 93905 81437 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సకల సౌకర్యాలతో సాయి ఉదయగిరి


టీకే టవర్స్ అధినేత ఉదయగిరి రమేష్

తిరుపతి కల్చరల్: తిరుపతికి కూతవేటు దూరంలోని అవిలాల, రేణిగుంట తదితర ప్రాంతాలలో ప్రశాంత వాతావరణలో సకల సౌకర్యాలతో గృహ కల్పన అందించడం సాయి ఉదయగిరి అపార్ట్‌మెంట్స్ టీకే టవర్స్ ప్రత్యేకత అని ఆ సంస్థ అధినేత ఉదయగిరి రమేష్ తెలిపారు. అపార్ట్‌మెంట్స్‌లో క్వాలిటీ ఇంటీరియర్, మేలైన హుడ్ వినియోగంతో ఏర్పాటు చేసిన 2బీహెచ్‌కే, 3బీహెచ్‌కే గృహాలతోపాటూ అనువైన కారు పార్కింగ్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అవసరమైన వారికి అనువైన ధరలలో అపార్ట్‌మెంట్స్‌లో గృహాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

లేపాక్షి సిల్క్ మేళాకు విశేష ఆదరణ


లేపాక్షి కాటన్, సిల్క్ ప్రదర్శనలో కొనుగోలుదారుల సందడి

తిరుపతి కల్చరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డీబీఆర్ హాస్పిటల్ రోడ్డులోని డీపీఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లేపాక్షి కాటన్ అండ్ సిల్క్ మేళా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటూ ఆదరణ పొందుతోంది. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత, హస్తకళా కార్మికులు తయారు చేసిన అధునాతన డిజైన్లతో కూడిన వస్త్రాలు, హస్తకళా వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని లేపాక్షి మేనేజర్ బీపీ వెంకటేశం తెలిపారు. చిన్ని పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉపయోగపడే అన్ని రకాల వస్తువులతో పాటు టవల్స్, లుంగీలు, బెడ్‌షీట్స్, టాప్స్, ఖాదీ మెటీరియల్స్, చేనేత చీరలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 12వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

టీటీడీ చైర్మన్ భూమనను కలిసిన నేదురుమల్లి



టీటీడీ చైర్మ భూమనతో రామ్‌కుమార్‌రెడ్డి

తిరుపతి మంగళం: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని శనివారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో వైఎస్‌ఆర్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ ఉద్యోగులపై తీసుకుంటున్న నిర్ణయాలు, తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి అభినందనలు తెలిపారు.

ఘనంగా రాస్ మునిరత్నం జయంతి



స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న రాస్ సిబ్బంది

తిరుపతి కల్చరల్: రాస్ సేవా నిలయంలో రాస్ అన్ని విభాగాలు, పొదుపు సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ గుత్తా మునిరత్నం 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్ సేవా నిలయం ఆవరణలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరం ద్వారా 150 మంది సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది రక్తదానం చేశారు. రుయా, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, అలిపిరి బాలాజీ బస్టాండ్ ప్రాంతాల్లోని అనాథలు, నిరాశ్రయులు 500 మందికి ఆహారం, నీరు పంపిణీ చేశారు. రాస్ సంయుక్త కార్యదర్శి మమత, డైరెక్టర్లు నాగరాజు, యువరాజు, మోహన్, భాను, కవిత, నందిని తదితరులు పాల్గొన్నారు.

గోవిందనామ కీర్తనతో నగర సంచారం



గోవిందనామ సంకీర్తనతో నగర సంచారం

తిరుపతి కల్చరల్: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని రాయలసీమ రంగస్థలి కళాకారుల ఆధ్వర్యంలో శనివారం గోవిందనామ సంకీర్తనలతో నగర సంచారం చేపట్టారు. కళాకారులు, భక్తులతో గరుడ దీపాన్ని చేతపట్టి గోవిందనామాన్ని ఆలపిస్తూ వాయిద్య సహకారంతో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు ప్రజలకు భక్తిభావాన్ని తెలియజేస్తూ శ్రీగోవిందరాజస్వామి ఆలయ మాడ వీధులు, గాంధీరోడ్డు మీదుగా తిలక్ రోడ్డు వరకు ఈ గోవిందనామ సంకీర్తన మధురంగా సాగింది. రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, కేఏన్.రాజా, జేజిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, తిరుపాలాచారి, శాంబోలు హరినాథ్, చెంగారెడ్డి, వెంకట్రామయ్య, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

శ్రీకాళహస్తి: అయోధ్య శ్రీరాముడి అక్షింతలు శనివారం శ్రీకాళహస్తికి చేరాయి. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట శ్రీరామమందిరంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. మూర్తిగారి రమేష్‌బాబు, కరణం రమేష్‌బాబు, పుష్పాల నవనీతం, గరికపాటి రమేష్‌బాబు, రమణారెడ్డి, కొట్టెడి ప్రసాద్, పగడాల భగవాన్, రాజా పాల్గొన్నారు.

పల్లెల్లో పర్యటిస్తూ.. అందరినీ పలకరిస్తూ..

- సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి
- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం



చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని సత్కరిస్తున్న మైనార్టీ నాయకుడు మహ్మద్ అలీ ఖాన్ తదితరులు

చంద్రగిరి: పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించిన ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. చంద్రగిరి పంచాయతీ పరిధిలో శనివారం ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ముద్దికుప్పం రూప ఆధ్యక్షతన జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలసి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పర్యటించారు. గాండ్ల వీధి, చాకలి వీధి, విజయ నగర్ కాలనీలో పర్యటించారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్ధిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి వీధిలో స్థానిక ప్రజలు హర్షిత్‌రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి ఇంటికీ చేసిన మేలును గుర్తు చేసుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు. వైఎస్‌ఆర్ సీపీ సీనియర్ నాయకుడు మహ్మద్ అలీ ఖాన్, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అపూర్వ స్వాగతం

రాజకీయ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మంచి పనులతో ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్‌రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తన అన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరుపై స్థానిక ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్‌రెడ్డి మండల అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మస్తాన్, మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ బాలాజీ నాయక్, అగరాల దేవారెడ్డి, బోస్ చంద్రారెడ్డి, పసల నాగరాజు, ఎంపీటీసీలు మాధవరెడ్డి, సుజ్రత్, నాయకులు బాహర్, మహ్మద్ అలీ ఖాన్, ముదికుప్పం రామ్మూర్తి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కోలా మల్లి, ఉగ్రాణం జగన్, మట్టిరెడ్డి నవీన్, మిర్యాల నజరత్ తదితరులు పాల్గొన్నారు.

హారతి పట్టి.. ఆత్మీయతను పంచి..



వేమూరులో పాదయాత్ర చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మికి కర్పూర హారతులు పడుతున్న మహిళలు

- ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు
- వేమూరులో చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్రకు విశేష స్పందన

తిరుపతి రూరల్: మండలంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబానికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. రూరల్ మండలం వేమూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, అభివృద్ధి, సంక్షేమానికి అండగా ఉండాలని గ్రామస్తులను కోరారు. రాజకీయాలకు అతీతంగా సేవలు అందించడంలో మోహిత్‌రెడ్డి ముందున్నారని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, సర్పంచ్ నాగజ్యోతి, సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీటీసీ ఇంద్రాణి, యోగానందరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ



నూతన వధువు కుటుంబ సభ్యులకు పెళ్లికానుక అందిస్తున్న నాయకులు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను వైఎస్‌ఆర్ సీపీ నాయకులు అందజేశారు. శనివారం మండల పరిధిలోని అగరాల పంచాయతీకి చెందిన షేక్ షఫి, నూర్ ఎ చష్మిలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా ఐతేపల్లి వైఎస్‌ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, సర్పంచ్ భాస్కర్ రెడ్డిలతో కలసి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపించిన వివాహ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ చిరంజీవి రెడ్డి, నాయకులు పఠాన్ రహీం, మహ్మద్ షాహీర్, రఫీ, బాబు, ముస్తాన్, సోము పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రకృతి పంట మేళా



మాట్లాడుతున్న కనెక్ట్ టూ ఫార్మర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమూర్తి

తిరుపతి కల్చరల్: కనెక్ట్ టూ ఫార్మర్ సంస్థ ఆధ్వర్యంలో యూత్‌హాస్టల్లో ఆదివారం ప్రకృతి ద్వారా పండించే పంటల మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రైతులు సేంద్రియ ఎరువుల ద్వారా పండించే పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి పంటల మేళాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి ఆదర్శ రైతులను ఆహ్వానించి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. దూర ప్రాంతాల నుంచి విచ్చేసే రైతులకు వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మేళాలో స్టాల్స్, వసతి సదుపాయాల నమోదు కోసం 63036 06326, 79819 55245లను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కనెక్ట్ టూ ఫార్మర్ సంస్థ ప్రతినిధులు పీఎస్.మురళి, టి.గోవర్ధన్ నాయుడు పాల్గొన్నారు.

పోషణ కిట్లు సక్రమంగా అందజేయాలి

సత్యవేడు: అంగన్ వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక పదార్థాలను (పాలు, బాలామృతం), వైఎస్సార్ కిట్(అటుకులు, రాగిపిండి, బెల్లం, చిక్కీ, కర్జూరం) లబ్ధిదారులకు అందించే విధానాలపై సమావేశం జరిగింది. సూపర్ వైజర్ ఏ. చెంచులక్ష్మి మాట్లాడుతూ 55 సెంటర్ల పరిధిలో గర్భిణులు 337 మంది, బాలింతలు 397 మందికి పోషక పదార్థాలు సక్రమంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

మఠం భూమికి విముక్తి



పెరుమాళ్లపల్లి వద్ద మఠం భూమిలో కూలిన అక్రమ కట్టడం

తిరుపతి రూరల్: పెరుమాళ్ళపల్లి పంచాయతీలో సర్వే నెంబర్ 9/1లోని హథీరాంజీ మఠం భూముల్లో ఆక్రమణలపై మఠం అధికారులు కన్నెర్ర చేశారు. రూ.3 కోట్ల విలువైన మఠం భూమిని ఆక్రమించి నకిలీ పత్రాలతో వెంకటేష్ అనే వ్యక్తి అందులో భారీ గోడౌన్లను నిర్మిస్తున్నారు. ఆక్రమణలను తొలగించాలని మఠం అధికారులు నోటీసులు జారీ చేసినా ఆక్రమణదారుడు పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో హథీరాంజీ మఠం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడు మఠం అధికారులతో కలిసి శనివారం అక్రమ కట్టడాలను కూల్చివేశారు.అక్రమ కట్టడాలను కూల్చే సమయంలో భద్రత దృష్ట్యా పోలీసు సాయం కోరినప్పటికీ తిరుపతి రూరల్ పోలీసులు స్పందించలేదని మఠం అధికారులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారుడు తమపై రాయితో దాడికి యత్నించారని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి స్వయంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అంబేడ్కర్ విగ్రహంతో హైడ్రామా

ఆక్రమణదారుడు వెంకటేష్ పెట్రోలుతో హైడ్రామా చేశాడు. భారత రాజ్యాంగం నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని హుటాహుటిన ఆక్రమణ కట్టడంలో ఉంచి దళితులకు రక్షణ కల్పించాలని నానాయాగీ చేశాడు. అక్కడికి వచ్చిన ప్రజలు ఆక్రమణదారుడి నిర్వాకం నోరెళ్లబెట్టారు. అక్రమ నిర్మాణాన్ని కాపాడుకోవడానికి అంబేడ్కర్ విగ్రహాన్ని పావుగా వాడుకోవడం చూసి సామాన్య ప్రజలు, మఠం అధికారులు అవాక్కయ్యారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న



బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు సాక్షాత్కరించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి, వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ భావాన్ని పెంపొందించేలా డైరీలు



అపస్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న డీఈవో, ఉపాధ్యాయ నేతలు

తిరుపతి అర్బన్: జాతీయ భావాన్ని పెంపొందించేలా అపస్ డైరీలు, క్యాలెండర్లు ఉన్నాయని డీఈవో వి.శేఖర్ తెలిపారు. తిరుపతి డీఈవో కార్యాలయంలో శనివారం అపస్(ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం) ఆధ్వర్యంలో డీఈవో శేఖర్ చేతుల మీదుగా క్యాలెండ్‌ను ఆవిష్కరించారు. ముందుగా డీఈవోను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మరింత సమర్థవంతంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. పదో తరగతితోపాటు పలు పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దడానికి మరింత బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపస్ రాష్ట్ర అధ్యక్షుడు శివన్నగారి బాలాజీ, జిల్లా అధ్యక్షుడు తూకివాకం నాగరాజు, ప్రధాన కార్యదర్శి గట్ల సాంబిరెడ్డి, జిల్లా కోశాధికారి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

కరకంబాడిలో కంటి వైద్య శిబిరం

రేణిగుంట: రాస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గుత్తా మునిరత్నం జయంతి సందర్భంగా శనివారం మండలంలోని కరకంబాడి ఇందిరానగర్‌లోని రాస్ మహిళాజ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాస్ సంయుక్త కార్యదర్శి మమత, పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో మునిరత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించారు. సోమవారం ఉచిత ఆపరేషన్లు చేయించనున్నట్లు వివరించారు. కుట్టు మిషన్లు, దుప్పట్లు, చేతి కర్రలను అందజేశారు. అరవింద కంటి ఆస్పత్రి వైద్య నిపుణులు భవ్య, మానస, వినోద్‌కుమార్, కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఐదో అదనపు జిల్లా జడ్జి అన్వర్‌బాషా

తిరుపతి కల్చరల్: చట్టాలపై యువ న్యాయవాదులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తిరుపతి ఐదో అదనపు జిల్లా జడ్జి అన్వర్ బాషా తెలిపారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డులోని యూత్ హాస్టల్లో న్యాయవాదులకు భూ హక్కు చట్టం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 41ఏ, హిందూ వారసత్వ చట్టాలపై జడ్జి అన్వర్‌బాషా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుతి పదో అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సత్యనారాయణ, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు గల్లా సుదర్శన్‌రావు, తిరుపతి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు గోపిచంద్, ఆలిండియా లాయర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, దేవరాజులు, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభిరుచి స్వగృహ ఫుడ్స్‌లో రుచికరమైన స్వీట్లు



అభిరుచి స్వగృహ ఫుడ్స్ అధినేత జగదీష్

తిరుపతి కల్చరల్: నోరూరించే రుచికరమైన స్వీట్లు అందించడం అభిరుచి స్వగృహ ఫుడ్స్ ప్రత్యేకత అని అధినేత జగదీష్ తెలిపారు. వీవీ మహల్ రోడ్డులోని అభిరుచి స్వగృహ ఫుడ్స్‌లో అన్ని రకాల ఘీ స్వీట్స్, సావరీస్ లభిస్తాయన్నారు. త్యాగరాజ మండపం ప్రక్కన, టీకే స్ట్రీట్, బైరాగిపట్టెడలోని ఇండియన్ బ్యాంక్ రోడ్డులోనున్న వంటింటి కర్రీ పాయింట్స్‌లో నోరూరించే, సంతృప్తి కలిగించే అన్ని రకాల అన్ని రకాల ఊరగాయ పచ్చళ్లు లభిస్తాయని తెలిపారు. అన్ని రకాల వంటకాలకు ఎస్‌ఆర్‌వి ప్యాకింగ్ తమ ప్రత్యేకత అని తెలిపారు. వివాహం, జన్మదినం తదితర అన్ని రకాల శుభకార్యాలకు సైతం కోరిన మేరకు స్వీట్లు, సావరీస్, అన్ని రకాల పదార్థాలు సకాలంలో అందిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు 98664 71909 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి విద్యుత్ సమస్యలు



మంత్రి పెద్దిరెడ్డికి సమస్యలు విన్నవిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీసుకెళ్లారు. శనివారం ఉదయం తిరుపతిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రిని ఎమ్మెల్యే కలిశారు. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలతో పాటు రాజకీయ పరిస్థితులను మంత్రికి వివరించారు. తన వినతులకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే భూకబ్జాలు

వెదురుకుప్పం: భూ కబ్జాలు టీడీపీ నాయకుల పేటెంట్ అని, పేదల భూములను కొల్లగొట్టి ఇప్పుడు పేదలకిచ్చే భూపంపిణీపై ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని జేసీఎస్ మండల కన్వీనర్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం ఆరోపించారు. మండలంలో భూపంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని టీడీపీ, జనసేన నేతలు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు చేసిన పాపాలకు రెవెన్యూ అధికారులు సస్పెండ్ అయ్యారని గుర్తు చేశారు. మొట్టమొదటగా భూపంపిణీని అమలు చేసింది అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని, నేడు మళ్లీ పేదలకు భూములను పంచి పెడుతున్నది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. దాన్ని ఓర్వలేక టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో పెన్షన్ కావాలంటే జన్మభూమి కమిటీల సభ్యులకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు ఇచ్చుకోవాల్సి వచ్చేదని, పక్కా గృహాల మంజూరుకు రూ.20 వేలు ముడుపులు ఇవ్వాల్సి వచ్చేదని గుర్తు చేశారు.

త్వరలో టౌన్ బ్యాంక్ ఏటీఎం సేవలు

రేణిగుంట(శ్రీకాళహస్తి): శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు ఏటీఎం సేవలు అతి త్వరలో అందుబాటులోకి రానున్నట్లు చైర్మన్ శెట్టిపల్లి సురేష్ తెలిపారు. శనివారం టౌన్‌బ్యాంకు పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సూచనల మేరకు ఖాతాదారుల సౌకర్యం కోసం తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు పనివేళలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మళ్లీ మధ్యాహ్నం 4 నుంచి రాత్రి 8గంటల వరకు, ఆదివారం బ్యాంకు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శుక్రవారం బ్యాంకు సెలవు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం అడుమానం అప్పులకు విధిస్తున్న వడ్డీని 15 శాతం నుంచి 12 శాతం వరకు తగ్గిస్తూ, అప్పుగా మంజూరు చేస్తున్న రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఇంకా షేర్ హోల్డర్లకు 2000 సంవత్సరం నుంచి ఎలాంటి డివిడెండ్ పంపకం చేసేందుకు వీలులేకుండా ఆర్‌బీఐ నిబంధనలు విధించిన సంగతి విదితమేనన్నారు. ప్రస్తుతం బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, ఆర్థిక పరిపుష్టిలో సాధించిన ప్రగతిని ఆర్‌బీఐ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. నిబంధనలు తొలగించి 2021–22 నుంచి షేర్ హోల్డర్లకు డివిడెండ్ 8శాతం వారి సేవింగ్స్ ఖాతాలో జమ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే గృహ నిర్మాణాలకు రుణం మంజూరు చేసేందుకు బైలా సవరణకు ఆదేశించినట్లు తెలిపారు. త్వరలో ఏటీఎం సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

ఏర్పేడు: రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపకుడు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం జయంతి సందర్భంగా రాస్ మహిళా భారతి, జన శిక్షణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పాపానాయుడుపేట కార్యాలయంలో శనివారం కుట్టు మిషన్ల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణ, కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజశేఖర్ నాయుడు కుట్టు మిషన్లను అందించారు. ఆయన మాట్లాడుతూ మునిర్నతం పేదల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. జనరల్ బాడీ మెంబర్ వేణుగోపాల్ చౌదరి, సర్పంచ్ లలితా కరుణాకర్, కమిటీ చైర్మన్ తంబా సుబ్రహ్మణ్యం, జన శిక్షణ సంస్థ బాలాజీ రెడ్డి, ప్రాజెక్టు అధికారి రాస్ మహిళా భారతి, డ్రగ్ డిఅడిక్షన్ ప్రాజెక్ట్ అధికారి అన్నాదొరై పాల్గొన్నారు

లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో వెలసి ఉన్న శ్రీచెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామికి పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కలశస్థాపన పూజలు నిర్వహించారు. పలు రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

వయసు చిన్నది..మేధస్సు పెద్దది



అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకుంటున్న కార్పొరేటర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులు



ప్రచార స్టిక్కర్లు, బ్యానర్లను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి

- తిరుపతి నగర అభివృద్ధి ప్రదాత భూమన అభినయ్‌రెడ్డి
- అభినయ్‌రెడ్డిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యం
- కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు
- ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు

తిరుపతి మంగళం: అతి చిన్న వయసులోనే అత్యంత అద్భుతమైన ఆలోచన శక్తి, మేధస్సు కలిగిన యువనాయకుడు తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, 2024 వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి అని కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అభినయ్‌రెడ్డికి విజయం చేకూరాలని కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. అనంతరం తిరుపతి నగరంలోని 22, 23 డివిజన్లలో భూమన అభినయ్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుత అభినయ్‌రెడ్డిని గెలిపించాలంటూ ఏర్పాటు చేసిన స్టిక్కర్లు, బ్యానర్లను కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామస్వామి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 40ఏళ్ల తిరుపతి రాజకీయ చరిత్రలో ఏనాడు జరగనంతగా తిరుపతి అభివృద్ధి జరిగిందంటే అది కేవలం భూమన అభినయ్‌రెడ్డి కృషి వల్లేనన్నారు. 18మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి తిరుపతి నగరాన్ని స్వర్గధామంగా చేశారన్నారు. కార్పొరేటర్ ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు రఘురామ్‌రెడ్డి, ఊతుకుంట మోహన్, బలరాం రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శరత్, గిరిధర్, రఘునందన్, మధుసూదన్, శంకర్, భాను, చాంద్‌బాషా, సుంకిరెడ్డి, షణ్ముగం, లోకేశ్వరి పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో సంక్రాంతి వేడుకలు

తిరుపతి కల్చరల్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గోవిందరాజస్వామి వారి ఆలయంలో ఈనెల 14వ తేదీన భోగితేరు, 15న మకర సంక్రాంతి పర్వదినాలు నిర్వహించనున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే 14వ తేదీ భోగి పండుగ రోజున సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ఆండాళ్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి వారిని భోగితేరుపై కొలువుదీర్చి ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపింది. 15న మకర సంక్రాంతి సందర్భంగా ఉదయం సంక్రాంతి తిరుమంజనం, ఉదయం 6.30 గంటలకు ఆలయం నుంచి చక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి వేంచేపు చేస్తారని పేర్కొంది. అక్కడ చక్రస్నానం అనంతరం ఆస్థానం, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొంది. 16వ తేదీ ఉదయం పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుంచి మేల్‌చాట్ వస్త్రం, పూలమాల ఊరేగింపుగా తీసుకెళ్లి ఆండాళ్ అమ్మవారికి సమర్పిస్తారని తెలిపింది. ఆండాళ్ అమ్మవారిని కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి వేంచేపు చేసి, అక్కడ ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆలయంలో సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు శ్రీగోదా కళ్యాణం, 17వ తేదీన పార్వేట ఉత్సవం నిర్వహిస్తారని తెలిపింది.

సవాళ్లను అధిగమించేందుకు శ్రమించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఐసర్ ప్రొఫెసర్ శంతన భట్టాచార్య

తిరుపతి ఎడ్యుకేషన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల ముందు ఎన్నో సవాళ్లున్నాయని, వాటిని అధిగమించేందుకు నిరంతరం శ్రమిస్తూ ఉండాలని ఐసర్ ప్రొఫెసర్ శంతన భట్టాచార్య తెలిపారు. భారతీయ విద్యాభవన్ పాఠశాల 34వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతోపాటు అనేక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మరో అతిథి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్‌జే రమాశ్రీ మాట్లాడుతూ భవన్స్‌లోని విద్యార్థులు చదువుతోపాటు ఇతర కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. భవన్స్ పాటిస్తున్న ప్రార్థనా శ్లోకం ప్రాధాన్యతను వివరించారు. గత విద్యాసంవత్సరం సీబీఎస్‌ఈ పది, 12వ తరగతుల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేశారు. భవన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సత్యనారాయణరాజు, ప్రధానోపాధ్యాయిని ఎ.వాణిశ్రీ, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్యాగరాజ సంగీతోత్సవాలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి సంగీతోత్సవాలను ప్రారంభిస్తున్న వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి



త్యాగరాజ సంగీతోత్సవాల్లో భాగంగా నాదస్వర, డోలు వాయిద్యాలతో ఊరేగింపు

తిరుపతి కల్చరల్: వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు తలపెట్టిన త్యాగరాజ సంగీత మహోత్సవాలు శనివారం రాత్రి రామచంద్ర పుష్కరిణి వేదికపై ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గాంధీరోడ్డులోని శ్రీవేంకటేశ్వర స్వామివారి భజన మందిరంలో పూజలు నిర్వహించి, అక్కడి నుంచి నాదస్వరం, డోలు వాయిద్యాల నడుమ త్యాగరాజస్వామి చిత్రపటంతో రామచంద్ర పుష్కరిణి వరకు ఊరేగింపు చేపట్టారు. అనంతరం అక్కడ నాదస్వర విద్వాంసులు ఆవులపాటి శరత్ బాబు, పైడి రాము నాదస్వర కచేరీ చేపట్టారు. తర్వాత డోలు విద్వాంసులు ఎం.శరత్‌బాబు, వై.వేణుగోపాల్ కచేరీ ఆహూతులను ఆకట్టుకుంది. అనంతరం ప్రముఖ శాక్సోఫోన్ విద్వాంసుడు ఎ.ఎ్రయ్య ప్రదర్శించిన కచేరీ అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా ప్రారంభ సమావేశానికి ఎస్వీ వేదిక్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. త్యాగరాజస్వామి శ్రీరామచంద్రమూర్తిని తన సంకీర్తనలతో ఆరాధించి, చివరికి ఆయనలోనే ఐక్యమయ్యారని తెలిపారు. ఆ మహానుభావుడు శ్రీరామనామ స్మరణతో తరించడంతో పాటు ఈ ప్రపంచానికి శ్రీరామ భక్తి రసాన్ని అందించారని తెలిపారు. ఈ ఉత్సవాల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రామనామ స్మరణ ఎంతో గొప్పదని, ఈ ప్రపంచానికి సులభంగా అర్థమయ్యేలా చేసిన మహా భక్తాగ్రేసరుడు త్యాగరాజస్వామి అని కొనియాడారు. ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపల్ ఎం.ముద్దుబాల మాట్లాడుతూ త్యాగయ్య జీవిత విశేషాలు, ఆయన సంకీర్తనలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ డోలు విద్వాంసుడు వీఎస్.బాలచందర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు వందన, వెంకటకృష్ణ, ఎస్ఎస్.శంకర్ బృందం గాత్ర కచేరీ అలరింపజేసింది. ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.మునిరత్నం, కోశాధికారి ఎం.రామచంద్ర, అవిలాల మునస్వామి, గోవిందశెట్టి, రావిపాటి సత్యనారాయణ, ఆర్.కృష్ణారావు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతికి చిహ్నం



ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా పొంగళ్లు పెడుతున్న కార్పొరేటర్, ఉపాధ్యాయులు

తిరుపతి ఎడ్యుకేషన్: మన సంస్కృతి సంప్రదాయాలకు పండుగలు చిహ్నాలని తిరుపతి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. బైరాగిపట్టెడలోని ఎంజీఎం నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. పాఠశాలను పచ్చని తోరణాలతో అలంకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండుగను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు హోరెత్తించారు. కార్పొరేటర్ తూకివాకం శాలిని, ఎంఈఓలు బాలాజీ, భాస్కర్, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, తూకివాకం మహేష్ రెడ్డి, హెచ్ఎం మురుగన్ పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ పరీక్షలు

ఏర్పేడు: రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపకుడు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం జయంతి సందర్భంగా ఏర్పేడు మండలం రావిళ్లకండ్రిగ గ్రామం సచివాలయంలో రాస్ టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పింక్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజశేఖర్ నాయుడు పాల్గొని మాట్లాడారు. రాస్ మునిరత్నం చేసిన సేవలను గురించి తెలియజేస్తూ రాస్ సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లస్టర్ లీడర్ పి.రాణమ్మ మాట్లాడుతూ రావిళ్లకండ్రిగకు మునిరత్నం తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేశారని పాత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.గోపి యాదవ్, సెక్రటరీ యమున, మహిళా భారతి ప్రాజెక్టు ఆఫీసర్ బాలాజీ రెడ్డి, హేమంత్‌కుమార్, డాక్టర్ భార్గవి, రాజ్, ఓటీ వెంకట్ కుమార్, మునీంద్ర, పార్థసారథి, భువనేశ్వరి, తిరుపాలు పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం ఆవిష్కరణ

పుంగనూరు: పట్టణ సమీపంలోని భీమగానిపల్లె బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించి సర్కిల్‌ను ప్రారంభించనున్నారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజసేవా సంఘం, (కాప్‌రాక్స్) బలిజ యువత ఆధ్వర్యంలో కృష్ణదేవరాయల సర్కిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, టీటీడీ మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్ పాల్గొంటారు. ఏర్పాట్లను రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కనక దుర్గ సత్యనారాయణ, సుబ్బరాయప్ప, శివకుమార్, మంజు, మనోహర్, నరేంద్ర, పీపీ రమణ, కుమార్, గోపి పర్యవేక్షించారు.

నూతన కోర్టు భవనం పరిశీలన



నూతన కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తులు

పాకాల: పట్టణానికి సమీపంలోని రైల్వే గేటు వద్ద నూతనంగా నిర్మించిన కోర్టు భవనాన్ని శనివారం జిల్లా కోర్టు న్యాయమూర్తి భీమ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు చుట్టూ ఉన్న ముళ్ల పొదలను తొలగించాలని, ప్రధాన రహదారి నుంచి కోర్టు భవనం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పాకాల పంచాయతీ ఈఓ మోతికి సూచించారు. చిత్తూరు సీనియర్ సివిల్ జడ్జి కరుణాకర్, పాకాల జూనియర్ సివిల్ జడ్జి కీర్తన, పాకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రవికుమార్, న్యాయవాదులు మధుసూదన్‌రెడ్డి, గురుస్వామినాయుడు, గౌరీశంకర్‌రాజు, చిన్నరెడ్డెప్ప, మురళి, ఆలీ పాల్గొన్నారు.

ఘనంగా జేఎన్‌టీయూ 13వ స్నాతకోత్సవం



గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకున్న కావ్య (చిత్తూరు), మృదుల (తిరుపతి), సుధీర్ కుమార్, హరిత, రమ్యశ్రీ

అనంతపురం: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం– జేఎన్‌టీయూ(ఏ) 13వ స్నాతకోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. యూనివర్సిటీ ఆడిటోరియంలో కట్టుదిట్టమైన భద్రతా పర్యవేక్షణలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో యూనివర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందించారు.

వైభవంగా ద్వి సహస్ర సువాసినీ పూజ



సువాసినీ పూజలో పాల్గొన్న మహిళలు



శ్రీమాత్రే నమః పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠంలో శనివారం ద్వి సహస్ర సువాసినీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2000 మంది మహిళలకు సువాసినీ పూజ చేసి వారికి చీర, పసుపు, కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ ఆశీర్వచనాలు పొందారు. అనంతరం శ్రీ మాత్రే నమః పుస్తకాన్ని ఆవిష్కరించారు. శ్రీశక్తిపీఠం నిర్వాహకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

విశేషాలంకరణలో వెంకన్న

వెంకటగిరిరూరల్: పట్టణంలోని కర్ణకమ్మ వీధిలో ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారికి శనివారం విశేషాలంకారం చేశారు. స్వామివారిని పులిహోర, స్వీట్లు, పప్పుచెక్కలు, కజ్జికాయలు, తులసిమాలతో విశేషంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని, స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఉపాధిలో రూ.38 వేలు రికవరీకి ఆదేశాలు

పుత్తూరు: వడమాలపేట మండలంలో 2022–23 ఏడాదిలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.38 వేలు రికవరీ చేయాల్సిందిగా అధికారులను డ్వామా పీడీ సీవీ శ్రీనివాసప్రసాద్ ఆదేశించారు. శనివారం వడమాలపేట ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ఆడిట్ అధికారులు నిర్వహించిన తనిఖీలో వేతన రూపంలో రూ.7 కోట్ల, 8 లక్షల, 49వేల 292 చెల్లించినట్లు తెలిపారు. మెటీరియల్ కింద రూ.1,01,94,258 ఖర్చు చేసినట్లు తనిఖీ బృందం నిర్ధారించింది.